

## పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**కాకినాడ, ఆంధ్రప్రభ ప్రతినిధి :** జిల్లాలో పెండింగ్ కేసులును సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అధ్యక్షతన జిల్లా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాపర్టీ నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, పెండింగ్ కేసుల స్థితిగతులను సమగ్రంగా సమీక్షించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్దిష్ట కాలపరిమితిలో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో మనీ మ్యూల్ బ్యాంకు ఖాతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాల్లో మోసపూరితంగా బదిలీ అవుతున్న నగదుకు సంబంధించి మనీ మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటి వినియోగదారులపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, సంబంధిత నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, బ్యాంకులు మరియు సంబంధిత విభాగాలతో సమన్వయం పెంచాలని అధికారులను ఆదేశించారు.మహిళలు, చిన్నారులపై నేరాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి, అలాంటి కేసులను సున్నితంగా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు సమస్యాత్మక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా హిస్టరీ షీటర్లు మరియు అలవాటు పడిన నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని, వాహన తనిఖీలు, నైట్ పెట్రోలింగ్ మరియు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించి అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ దర్యాపులో ఎలాంటి అలసత్వం వహించరాదని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్,ఎస్ బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పీ ఎబిజి తిలక్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో బేబీ కిట్స్ పంపిణీ

– హెల్పింగ్ యూత్ వితరణ



**ఏలేశ్వరం, ఆంధ్రప్రభ :** పట్టణంలోని హెల్పింగ్ యూత్ సభ్యులు మద్దుల స్వరూప్ కుమారుడు రుత్విక్,రాందేవ్ స్వీట్ స్టాల్ అధినేత రామ్ లాల్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు బీపీ మిషన్లు,20 మంది చంటి పిల్లలకు బేబీ బెడ్స్, డైపర్స్, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ వాగు రాజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ హెల్పింగ్ యూత్ సభ్యులు సేవలు అమోఘమని,అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సభ్యులను అభినందించారు. అలాగే హెల్పింగ్ యూత్ సభ్యుడు మద్దుల స్వరూప్ 16వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు రామలింగేశ్వర మెడికల్ స్టోర్స్ సుమారు 500 చంటి పిల్లల డైపర్సను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు,ఎస్కే అలీషా,కేదారిశెట్టి నాగు,పసుపులేటి శ్రీను,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో 100 భజన మందిరాలు

**పిఠాపురం, ఆంధ్రప్రభ :** పిఠాపురం నియోజకవర్గంలో వంద భజన మందిరాలు నిర్మిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇందుకోసం స్థల సేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ వాణీ ట్రస్టు నిధులతో 5వేల భజన మంటపాలు నిర్మాణానికి టీటీడీ నిర్ణయించిన సంగతి విధితమే . ఈ పథకంలో పిఠాపురంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో 100 భజన మందిరాలు నిర్మిస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు. దీనికి రూ. 10 లక్షలు నుంచి 30లక్షలు వరకూ నిధులు కేటాయిస్తామని డిసీఎం చెప్పారు. స్థల సేకరణపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

## టిడిపి సంక్షేమ విజయాలు ఇంటింటా ప్రచారం



**గండేపల్లి, ఆంధ్రప్రభ :** గండేపల్లి మండలం మురారి గ్రామంలో టిడిపి నాయకులు సంక్షేమ విజయాలు పేరిట ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సుమారు 30 కుటుంబాలను నేరుగా కలిసి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని, వాటి వల్ల చేకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గండేపల్లి మండల టిడిపి యువ నాయకుడు జాస్తి వసంత్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు పక్షపాతం లేకుండా సంక్షేమ పథకాలను అందించడంలో కూటమి ప్రభుత్వం సంపూర్ణ విజయం సాధించిందన్నారు. కుల, మత, పార్టీల బేధాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు



**ప్రత్తిపాడు, ఆంధ్రప్రభ :** కంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎంవిఆర్ కుమారు బాబు అన్నారు.ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సత్య ఐ కేర్, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ చెందిన వైద్యులు,సిబ్బంది టి రాము,డి రమేష్ వి రాహుల్,డి కుమారి లు 150 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించు కోవాలన్నారు. వైద్య సూచనల మేరకు మందులు, కళ్ళద్దాలు తప్పనిసరిగా వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బర్రె వీరబాబు, జ్యోతుల పద్మరాజు, లక్ష్మీనారాయణ, వీరబాబు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
ఋణగ్రహీత: శ్రీ అడపా నాగ వెంకట రామారావు, తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 5-212, మార్కెట్ నగర్, రావులపాలెం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533238.
డియర్ సర్ / మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.**

మా కెనరా బ్యాంక్, రావులపాలెం బ్రాంచ్ నుండి శ్రీ అడపా నాగ వెంకట రామా రావు, తండ్రి: సత్యనారాయణ గారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | వడ్డీతో కలిపి ఈ తేది 14.07.2026 నాటికి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ నెం. 2777619004317 | రూ. 25,00,000/- తేది: 30-09-2020 | రూ. 26,10,571.86/- | 8.10 %(ROI)+2% (పీనల్ వడ్డీ) |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది. 13.07.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **తేది 14.07.2026 నాటికి రూ. 26,10,571.86 (అక్షరాల ఇరవై ఆరు లక్షల పది వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

**సెర్సాయ్ ఐడి: 400051122405: షెడ్యూలు-ఎ: ఐటమ్-1:** తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం సబ్-రిజిస్ట్రీ, రావులపాలెం గ్రామం మరియు మండలం, ఆర్.యస్.నెం. 198-9A లో ఎ.0.14 సెంట్లు మరియు ఆర్.యస్.నెం. 198-8B1 లో ఎ. 0.38 సెంట్లు కలిపి ఒకే ప్లాట్‌గా విస్తీర్ణం 2516.8 చ॥గ॥ల అనగా ఎ. 0.52 సెంట్లులోని విస్తీర్ణం 401.777 చ॥గ॥ల స్థలం సమీప ఇంటి నెం.6-265. **హద్దులు: తూర్పు:** 32'00" - ఐటమ్ 2 యొక్క ఆస్తి, **దక్షిణం:** 113'00" - పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** 113'00"- M/S జె.యస్. కన్‌స్ట్రక్షన్స్ యొక్క స్థలం, **పడమర:** 32'00"- పోతంశెట్టి వెంకట రెడ్డి మరియు ఇతరుల యొక్క ఆస్తి.
**ఐటమ్-2:** సమీప ఇంటి నెంబర్ 6-265, ఆర్.యస్.నెం. 198-9A లో ఎ. 0.14 సెంట్లు మరియు ఆర్.యస్.నెం. 198-8BI లో ఎ. 0.38 సెంట్లు, ఒకే ప్లాట్ మొత్తం విస్తీర్ణం ఎ. 0.52 సెంట్లు అనగా 2516.8 చ॥గ॥ నందు సౌత్ ఈస్ట్రర్నన్ దిశకు తూర్పు వైపు 33.734 చ॥గ॥ల త్రిభుజాకార స్థలం. **హద్దులు: తూర్పు:** 73'05" ఎన్‌హెచ్-5 రోడ్డు, **దక్షిణం:** 19'00" పంచాయతీ రోడ్డు, **పడమర:** 32'00" ఐటమ్ 1 యొక్క ఆస్తి, **ఉత్తరం:** 00'00" ఏమీ లేదు. **మొత్తం 435.511 చ॥గ॥లు.**
పేర్కొన్న స్థలంలో, టైటిల్ హోల్డర్/ప్రతిపాదిత విక్రేత 327.511 చ॥గ॥ల విస్తీర్ణంలోని అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణం 46 చ॥గ॥లు అనగా 38.460 చ॥మీ॥లులో నిర్మించిన G+2 పై అంతస్తుల రెసిడెన్షియల్ - కమ్ కమర్షియల్ బిల్డింగ్.
**షెడ్యూలు-బి:** సమీప డోర్ నెంబర్ 6-265 నందు ఐటమ్-1 & ఐటమ్-2 లో నిర్మించిన "శివిక హైట్స్"-2 పేరుతో G+2 పై అంతస్తుల రెసిడెన్షియల్ - కమ్ - షాపింగ్ కాంప్లెక్స్ యొక్క రెండవ అంతస్తులోని 1480 చ॥అ॥లతో త్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. 210 కలదు. **హద్దులు: తూర్పు:** వరండా, మెట్లు, లిఫ్ట్, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం, అన్ని ఈజీమెంట్ హక్కులు, మార్గాలు మొదలైన వాటితో సహా.
**టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ అడపా నాగ వెంకట రామా రావు, తండ్రి: సత్యనారాయణ.**

**తేది: 14.07.2026, ప్రదేశం: కాకినాడ** సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



੧ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
पंजाब एण्ड सिंध बैंक (भारत सरकार का उपक्रम) పంజాబ్ & సింధ్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
Where service is a way of life

**ఇ-వేలం**
**(ఇ-వేలం ద్వారా మాత్రమే అమ్మకం)**

B.O.రాజమండ్రి, డి.నెం.76-6-3, గాంధీపురం-II, దానవాయిపేట, రాజమండ్రి-533103, ఫోన్: 0883-2472476, E-mail: R1011@psb.bank.in

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (అనుబంధం-IV-A)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన ఈ క్రింది స్థిరాస్తులు **పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చెప్పటబడినవి మరియు బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు "**ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే**" ప్రాతిపదికన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ నందు విక్రయించబడును.

| | |
|---|---|
| ఋణగ్రహీత & హామీదారులు యొక్క పేరు | ఋణగ్రహీత (లు): శ్రీమతి అంబాడిపూడి ఉదయభాను, సహ-ఋణగ్రహీత: శ్రీమతి అంబాడిపూడి ప్రీతి ప్రవల్లిక, హామీదారులు: శ్రీ రామచంద్ర మూర్తి కారంచేటి |
| డిమాండ్ నోటీసు తేది & అమౌంట్ | **05-11-2022 & రూ.21,88,136.28 + 01-11-2022 తేదీనుండి భవిష్య వడ్డీ మరియు ఖర్చులు** |
| బకాయి మొత్తం | **31-10-2022 తేదీనాటికి రూ.21,88,136.28 + 01-11-2022 తేదీనుండి భవిష్య వడ్డీ మరియు ఖర్చులు** |

| ఆస్తుల వివరాలు | MRP (మొత్తం రూ.లక్షల్లో) | EMD సొమ్ము (మొత్తం రూ.లక్షల్లో) | బిడ్ పెంపుదల సొమ్ము (మొత్తం రూ.లక్షల్లో) |
|---|---|---|---|
| రాజమండ్రి, పిన్ కోడ్: 533107. హుకుంపేట, డోర్ నెం. 13-150-1 వద్ద ఉన్న శ్రీ రామ్ భద్ర ప్లాజా లోని మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. 403 (2-బెడ్ రూమ్) కు సంబంధించిన నివాస ఆస్తి (రెసిడెన్షియల్ ఫ్లాట్) యొక్క పూర్తి భాగం మరియు విస్తీర్ణం. **హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 404, **దక్షిణం:** శూన్యాకాశము, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి మెట్లు మరియు ఉమ్మడి వరండా. సేల్ డీడ్ నెం. 3941/2017, తేదీ: 06.10.2017. పార్కింగ్ మినహాయించి నిర్మిత విస్తీర్ణం: [అగ్రిమెంట్ ప్రకారం 920 చ.అ., అనుమతి ప్రకారం 759.37 చ.అ. మరియు భౌతికంగా ఉన్నది 752.24 చ.అ.] | 18.28 | 1.82 | 0.20 |

| | | |
|---|---|---|
| **ఇ-వేలం తేది & సమయం: 29-08-2026, మ॥ 1.00 గం. నుండి మ॥ 1.30 గం.ల వరకు** | **ఆస్తి తనిఖీ తేది & సమయం: 20-08-2026, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 4.00 గం.ల మధ్యన** | **బిడ్ దాఖలుకు చివరి తేది: 27-08-2026, సా॥ 5.00 గం.ల వరకు** |

*గమనిక: అయినప్పటికీ, ఇ-వేలంలో పాల్గొనడానికి ముందు బిడ్డర్లు పై ఆస్తి యొక్క కొలతలను స్థలం వద్ద మరియు రెవెన్యూ అధికారుల రికార్డుల నుండి సరిచూసుకోవాలి.
ధరావతు సమర్పించాల్సిన ఖాతా వివరాలు: ధరావతు ఖాతా సంఖ్య: 80305040070003, లబ్ధిదారు: పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, IFSC కోడ్: PSIB0008030, చిరునామా: రీజినల్ ఆఫీస్ విజయవాడ (ro.vijayawada@psb.bank.in). శాఖ పేరు మరియు సంప్రదించవలసిన వివరాలు: **పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్, దానవాయిపేట (R1011)**, ఈమెయిల్: **r1011@psb.bank.in**, సంప్రదించవలసిన ఫోన్ నెం. **8766359985 (శ్రీ చిరంజీవి మీసాల, బ్రాంచ్-ఇన్-చార్జ్).** అధీకృత అధికారి: **శ్రీ సునీల్ పన్వార్, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 9855227889, ఈమెయిల్: suneel.panwar@psb.bank.in.** స్వాధీనత స్థితి: **భౌతిక స్వాధీనత,** భౌతిక స్వాధీనత తేదీ: **07-10-2023**
ఈ నోటీసు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కింద రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్లకు 30 రోజుల చట్టబద్ధమైన విక్రయ నోటీసుగా కూడా పరిగణించబడుతుంది.
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి క్రింది లింక్‌లను చూడగలరు: 1) https://baanknet.in, 2) https://www.punjabandsind.bank.in

**తేది: 17-07-2026** సం/- అధీకృత అధికారి, పంజాబ్ & సింధ్ బ్యాంక్